కథ

# వర్షం



బలభద్రపాత్రుని రమణి

చెప్పాపెట్టకుండా వచ్చేసింది వర్షం!

వర్షాకాలం అయినా వర్షాలు లేవులే అని డాబా మీద చల్లమిరపకాయలు ఆరబెట్టిన బామ్మగారు లబోదిబోమంటున్నారు.

"ఆఫీసుకి ఆటోలో వెళ్లాలా? వందరూపాయలు క్షవరం!" విసుక్కుంటూ గడ్డం చేసుకుంటున్నారు మా వారు.

బుజ్జిగాడు ఎవరూ చూడకుండా పుస్తకంలోంచి కాగితం పర్రున చింపేశాడు. నేను అటు చూసేసరికి చటుక్కున వెనకాల దాచేశాడు. నా ఏడేళ్ల కొడుకు చేసిన పని ఆ వయసులో నేనూ చేసేదాన్ని! అందుకే చిరునవ్వు నవ్వాను. వెంటనే చనువుగా పడవలు చేసిమ్మని దగ్గరకొచ్చాడు.

మావయ్యగారు ఎందుకైనా మంచిదని తలకి మఫ్లర్ చుట్టుకుని వేడివేడిగా మిరియాల చారు పెట్టమని అత్తగారిని పురమాయిస్తున్నారు.

మరిది రెయిన్‌కోట్ వేసుకుని ఏదో ఇంపార్టెంట్ ప్రోగ్రాం మిస్ అయిపోతుందేమో నన్నంత ఆదుర్దాగా అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు. వర్షంలో తల పెట్టాలంటే అతనికి భయం. క్రాఫ్ పాడవుతుందని! మగాడు నలభయ్యోవడిలో పడేదాకా అపురూపంగా చూసుకునే జుట్టును దేవుడు అంత నిరంకుశంగా లాగేసుకుని పైపైకి తీసుకెళ్లి చివరికి మిలామిలా మెరిసే బట్టతల చేసి ఎందుకు వదుల్తాడో నాకు ఎప్పటికీ అర్థం కాదు!

ఆడబిడ్డ మాత్రం కిటికీలోంచి వర్షాన్ని చూస్తూ ఏదో కూనిరాగం తీస్తోంది. ఆ వయసులో తీసే రాగాలకి అర్థం నాకూ తెలుసు!

అందరి వాకిళ్లూ బీదాగొప్ప తారతమ్యం లేకుండా కడిగేస్తుంది వాన.

మడితో పూజ చేసే బామ్మగారి తులసికోట మీదా వీధి చివర మోచీ పనిచేసే లింగడి గుడిశ మీదా కూడా పడేది ఆ వానే. ప్రకృతికి లేని భేదాలు మనుషులకెందుకో! కిటికీ దగ్గర నిలబడ్డాను.

"ఛీ... ఛీ... ఫంక్షన్‌కెళ్లాలి... పట్టుచీరతో ఈ వానలు చిరాకు బాబూ!" ఎదురింటావిడ విసుక్కుంటోంది.

"ఛీ... ఛీ... డర్టీ రైన్" కాలేజీకెళ్లే అమ్మాయి మేకప్ పాడయిపోతోందని చిరాకు పడ్తోంది.

వీళ్లంతా సినిమాలో ఆర్ట్ డైరెక్టర్ కృత్రిమంగా వేసిన సెట్లో... 'కాలే మేఘా... కాలే మేఘా పానితో బర్‌సాలో... బిజిలీకీ తల్‌వార్ నహీ... బూందోకీ బాణ్ చలావో...' అని పాడుతుంటే చూసి ఆనందించినవారే!

వర్షం ఆగకుండా కురుస్తోంది. నాకు వర్షం చూస్తుంటే బాల్యం గుర్తొస్తోంది. మధురస్మృతులన్నీ దోసిలితో పట్టుకొచ్చి నా నెత్తిన గుమ్మరించిపోతోంది వర్షం.

బడికి ఏరోజూ వెళ్లాలనిపించకపోయినా వర్షం కురిసిన రోజున వెళ్లాలనిపించేది. నేనూ, మంగా పూర్తిగా తడిసేదాకా నడిచి ఇంక అడుగు పడని పరిస్థితిలో వెళ్లి గుడి వరండా ఎక్కేసేవాళ్లం. పూజారిగారు చిరాకుపడ్తూనే ప్రసాదం పెట్టేవారు. వర్షం పడ్తుంటే వేడివేడి పొంగలి తినే ఆ

అనుభూతిని ఎలా మరిచిపోతానూ!

ఇంకో నాలుగేళ్లు పోయాక కాలేజీ నుండి వస్తుంటే సారథి మొదటిసారి వర్షంలోనే కలిశాడు.

"తడిసిపోతున్నావు...రా! స్కూటర్ మీద డ్రాప్ చేస్తాను" అన్నాడు. అది యవ్వనారంభం!

ఆరోజు నేను స్కూటర్ ఎక్కడం వలన జీవితంలో చాలా ఘట్టాలు జరిగాయి.

వర్షం నా జీవితాన్నే మార్చేసింది. అతన్ని ఆనుకుని కూర్చోడానికి చాలా సిగ్గేసింది. కానీ ప్రయాణంలో చాలా కుదుపులొచ్చాయి... జీవితంలో కూడా తప్పవు కదా! గమ్యం చేరేలోగా అతని స్పర్శా, శరీర పరిమళం ఎంతో బాగా నచ్చాయి. మొదటిసారిగా నునులేత యవ్వనం వర్షంలో కడిగి అతని ముందు పరిచినట్లయింది.

"ఇక్కడ కాసేపు ఆగుదామా?" ఒక కన్‌స్ట్రక్షన్‌లో వున్న బిల్డింగ్ దగ్గర ఆపుతూ అడిగాడు. అతను ఎందుకు ఆపాడో నాకు తెలుసు! ఇల్లు చాలా దగ్గరకొచ్చేసింది. గమ్యం చేరడం నాలాగే అతనికీ ఇష్టం లేదు.

సారథి తన రెయిన్‌కోటు తీసి నాతలమీదుగా కప్పాడు. ఇద్దరం పరుగెడ్తూ లోపలికి వెళ్లాం. సారథే మొదటగా మాట్లాడాడు.

"నీ పెళ్లి కుదిరిందని విన్నాను... అబ్బాయి నీకు నచ్చాడా?"

"అమ్మా, నాన్నగార్లకి నచ్చాడు" అంటుంటే నా కంఠం జీరబోయింది.

"చిన్నప్పటినుంచీ పక్కపక్క ఇళ్లల్లో పెరిగాం... చాలా సందర్భాల్లో చెప్తాం అనుకున్నాను. కానీ చెప్పలేదు, మైథిలీ... ఐ లవ్ యూ!" అతను దగ్గరగా జరుగుతూ అన్నాడు.

నా కళ్లల్లో చప్పున నీళ్లొచ్చాయి. ఈ మాట సారథి నోట వినాలని ఎన్నోఏళ్లుగా తపించిపోయాను. అర్ధరాత్రి న్యూ ఇయర్స్ సెలబ్రేషన్‌లో ఇద్దరం కలిసి డాన్స్ చేసినప్పుడూ, వాళ్లింట్లో వాళ్ల వాళ్లు ఊరికెళ్లారని నేను భోజనం పట్టుకెళ్లి అతనికి దగ్గరుండి పెట్టినప్పుడూ, కాలేజీలో నా డాన్స్ చూసి గ్రీన్‌రూమ్‌లో కొచ్చి అభినందించినప్పుడూ... ఇలా ఎన్నోసార్లు ఎక్స్‌పెక్ట్ చేశాను. చెప్పలేదు!

ఇప్పుడు నా పెళ్లి నిశ్చయం అయిపోయాకా చెప్తున్నాడు. ఉరుములూ మెరుపులూ నా మనసులో మొదలయ్యాయి. వర్షం జోరందుకుంది.

"మైథిలీ... మాట్లాడవేం? నేనంటే నీకిష్టం లేదా?" చిన్నపిల్లాడిలా అడిగాడు.

"ఈ మాట అడగడానికి ఇన్ని సంవత్సరాలు పట్టిందా సారథీ?" వాడిగా అడిగాను.

"ఉద్యోగం కోసం ఎదురు చూశాను. తీరా వచ్చేసరికి మీ వాళ్లు తొందరపడి నీకు సంబంధం కుదిర్చేశారని తెలిసింది... సారీ!"

"నీ సారీలు నాకు అక్కర్లేదు!" ఉక్రోషంగా అన్నాను. ఆ రోజు ప్రొద్దుటే నా పెళ్లికి ఏ మేరేజ్ హాల్ బుక్ చెయ్యాలో అమ్మా నాన్న మాట్లాడుకోవడం విన్నాను. ఆ పెళ్లికొడుకెవరో నాకు తెలీదు... ఒకేసారి చూశాను. ప్యాంటూ, షర్టు, మాటా, నడకా ప్రతి యువకుడ్ని ఒకేలా చూపిస్తుంది. కానీ చిన్నప్పుడు... నా కళ్లకి గంతలు కట్టి పట్టుకోమని, అందరూ దూరంగా పరిగెత్తాకా నా పెదవుల మీద ముద్దుపెట్టి అల్లరిగా పరిగెత్తిన సారథి అతను కాలేడుగా!

అట్లతద్దె వస్తే నాకూ వాళ్ల చెల్లెలికీ గోరింటాకు పెట్టి, తెల్లవార్లూ మేము ఒంటికి పూసుకోకుండా చూస్తూ జాగారం చేసిన సారథి కాలేడుగా.

నాకు వయసు వచ్చి ఓణీ లేసుకుని వెళ్తుంటే ఆరాధనగా దూరం నుండే చూస్తూ నిలబడేవాడు. నేను వీణసాధన చేసే సమయానికి కిటికీ దగ్గర నిలబడి కళ్లు మూసుకుని ఆస్వాదిస్తూ కనిపించేవాడు.

ఊరినుండొచ్చిన వాళ్ల మరదల్ని స్కూటర్‌మీద ఎక్కించుకుని తీసుకెళ్తుంటే చూసి నేనెంత

వర్షం నా జీవితాన్నే మార్చేసింది. అతన్ని ఆనుకుని కూర్చోడానికి చాలా సిగ్గేసింది. కానీ ప్రయాణంలో చాలా కుదుపులొచ్చాయి... జీవితంలో కూడా తప్పవు కదా! గమ్యం చేరేలోగా అతని స్పర్శా, శరీర పరిమళం ఎంతో బాగా నచ్చాయి. మొదటిసారిగా నునులేత యవ్వనం వర్షంలో కడిగి అతని ముందు పరిచినట్లయింది.

# అలంకరణలో ఫెంగ్ షుయి

పువ్వులు ఎవరికైనా ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. ఇళ్లలో అలంకరించుకుంటున్నప్పుడు గులాబీలకున్న ముళ్లను తీసేసి అలంకరించాలి. ముళ్లను తీయటం వల్ల నెగెటివ్ ఎనర్జీని పారద్రోలగలుగుతాము. ఒకటే గులాబీని వుంచినా, గుత్తులను అలంకరించినా, పసుపు, ఎరుపు, నీలిరంగు గులాబీలు బావుంటాయి. ఇవి పాజిటివ్ ఎనర్జీని ప్రసరింపజేస్తాయంటున్నారు ఫెంగ్ షుయి వేత్తలు. పాడైన, ఎండిపోయిన పువ్వులను తక్షణం తీసేయాలి. తాజా పువ్వులను పెట్టే సమయం లేకపోయినా, కుదరకపోయినా, కృత్రిమపుష్పాలను అలంకరించాలి. పట్టు లేదా ఇతరవస్త్రాలతో తయారుచేసిన పువ్వులు శ్రేష్ఠమట. అనారోగ్యంతో వున్నవారి దగ్గర పువ్వులుంచితే వారికి స్ఫూర్తి కలుగుతుంది. కనుకనే పువ్వులూ, పసిపాపలూ ఒకటంటారు పెద్దలు.

ఎన్.



కుళ్లిపోయానో, ఆ రాత్రి ఎంతగా ఏడ్చానో నా దిండు గలీబుకే తెలుసు!

సారథిలా ఎవరూ కళ్లతో నవ్వలేరు. కళ్లతో మాట్లాడలేరు. కళ్లలో బాధను గుమ్మరించలేరు. అటువంటి సారథి నా చేతికి అందేటంత దగ్గరగా నిలబడి 'ఐ లవ్ యూ!' అంటున్నాడు. కానీ కాలం చేజారిపోయింది. ఒక్క నెల ముందుగా ఈ మాట చెప్పున్నా బావుండేది!

"పాడువాన!" సారథి కోపంగా అంటుంటే విచిత్రంగా చూశాను. "ఒక్క నెల ముందు కురిసినా... ఇలా నీతో చెప్పుండేవాడ్ని కదా... ఎందుకింత ఆలస్యంగా కురిసిందీ?" బాధగా అన్నాడు.

నాకు నవ్వొచ్చింది.

నా పెదవుల మీద నవ్వు చూసి ముందుకి ఒంగి హఠాత్తుగా తన పెదవులతో వత్తాడు. ఒక్కక్షణం శరీరంలో సమస్త అవయవాలు అచేతనం అయి గాలి కూడా స్తంభించిన అనుభూతి కలిగింది. నెమ్మదిగా మధురిమ పెదవులలోంచి పాకి అణువణువూ ఆ మాధుర్యానికి లోనైంది. గాలికోసం వెంపర్లాడి తనలో నింపుకునే వేణువులా అతన్ని అల్లుకున్నాను... తీయదేనియ స్వరాల బరువు మోయలేక పోయిందీ తనువు! ఎక్కడో ఒక పువ్వు పుట్టి పరిమళం వీస్తున్నట్లు తోచి చుట్టూ వెదికాను. అది నా ఎదలో అని తెలిసింది... నాలో ప్రేమ రేకు విప్పింది!

సారథి మొహం నా మొహానికి దగ్గరగా ఉంది. అతని చేతులు నన్ను తనలో పొదువుకుంటున్నాయి.

"నిన్ను విడిచి నేను బ్రతకలేను!" అన్నాడు.

"నీకు ఇష్టమేనా నేనంటే?" అన్నాడు.

అది అడగాల్సిన ప్రశ్నేనా? నా పెదవులు ఈసారి వాటంతటవే అతని పెదవుల్ని అందుకున్నాయి.

"If I were a raindrop, and you a leaf,
I would burst from the cloud above you,
If I were a brown bee and you a leaf,
I would sip and sip from your nectared lip
and kiss you... kiss you... kiss you..."

సారథి ఈ మాటలు చెవిలో మంద్రంగా చెప్తుంటే వర్షం నేపథ్య సంగీతం అందించింది!

000

హఠాత్తుగా కిటికీ మూసేశారు. ఉలిక్కిపడి చూశాను. వర్షానికి నా జ్ఞాపకాలకీ ఒక్కసారిగా అడ్డు వేసినట్లనిపించింది!

"మమ్మీ... కత్తి పడవ... కత్తి పడవ చెయ్!" బుజ్జిగాడు కుదుపుతూ గోల చేస్తున్నాడు.

వంటింటి వైపు చూశాను.

వెచ్చగా కుంపటి దగ్గర... మావయ్యగారూ, అత్తయ్యగారూ... రొమాంటిక్ డేస్ గుర్తొచ్చినట్లున్నాయి. గుసగుసలాడుకొంటున్నారు. పొయ్యిలో కణకణలాడే నిప్పుల ఎరుపు అత్తయ్యగారి బుగ్గల్లో ప్రతిఫలిస్తోంది.

ఆడబిడ్డ చేతిలో ఎరిక్‌సెగల్ రాసిన 'లవ్‌స్టోరీ' ఈ లోకాన్నే మరిచిపోయింది. అమెరికా నుండి ప్రొద్దుట చాట్ చేసిన ఉడ్‌బీ ఊహల్లో పల్లకీ ఎక్కేసినట్లుంది!

మరిది ఎవరో తన కోసం ఎదురు చూసి ఆశాభంగం చెందకూడదన్నట్లు వర్షంలోనే వెళ్లిపోతున్నాడు స్పీడ్‌గా.

నేను మావారి వైపు చూసాను.

ఏదో ఆఫీసు ఫైలు చూస్తున్నారు.

బుజ్జిగాడు పడవలు పట్టుకుని డాబా మీదకి పరుగెత్తాడు.

నెమ్మదిగా ఆయనకేసి నడిచాను. "కిటికీ మీరే మూశారా? ఎంత నిరంకుశత్వం?"

అదిరిపడి చూసి "ఆ... ఏం?" అన్నారు.

"మూసింది కిటికీని కాదండీ... నా అనుభూతుల పుస్తకాల్ని... తెరవండి!" ఆజ్ఞాపిస్తున్నట్లు అన్నాను.

ఆశ్చర్యంగా చూశాడు.

"ఆ వానే లేకపోతే ఈనాడు నేను మైథిలీ సారథిని అయ్యేదాన్నే కాదు... రథీ!" అని ముందుకు ఒంగాను.

సారథి పెదవులు నవ్వుతో విచ్చుకొన్నాయి.

"థాంక్స్ టూ ది రైన్... ఎగైన్ అండ్ ఎగైన్!" అంటూ దగ్గరకొచ్చాడు. మూడు క్షణాల తర్వాత చెప్పాడు చెవిలో... "శ్రీమతిని ప్రియురాలిగా మార్చగలిగింది... ఈ వర్షం!" ■

# 'పైసా' కాదు, 'పేస్' కావాలి!

సుభాశ్ ఘై బాలీవుడ్‌కు పరిచయం చేసిన హీరోయిన్ మహిమాచౌధరి. చేసిన చిత్రాల్లో 'పర్‌దేస్' తప్ప తక్కినవి ఫెయిలైనా ఏ మాత్రం చింత లేకుండా వుంటున్నది. మరి 'దిల్ విల్ ప్యార్ వ్యార్' చిత్రంలో చేయకపోవటానికి కారణం ఏమిటని ఎవరో అడిగితే, "ఛీ! ఛీ! ఎవరన్నారు? పైసాయే కావాలనుకుంటే ఒక్కసారిగా ఓ ఇరవై సినిమాలు ఒప్పుకుని హాయిగా కూర్చునుండేదాన్ని. ఆ సినిమాలో చేసేందుకు డేట్స్ లేకపోవటం ఒక కారణమైతే, ఆల్బమ్ వచ్చాక అలాంటి చిత్రం వస్తే వివాదాస్పదం అవుతుంది కదా! అలాంటి దాంట్లో చెయ్యటం ఎందుకనుకుని మానేశాను" అంటూంది, కోపంగా



ఇప్పటికి తనకు కావలసినంత సంపాదించుకున్నట్లుంది. అందుకనే పైసా కాదు లియాండర్ పేసే కావాలంటున్నది. అందుకనేనేమో, మరో ఐదేళ్ల దాకా పెళ్లి వద్దంటున్నా, పేస్‌తో హాయిగా చెట్టపట్టాలేసుకుని తిరగటమూ, ఫంక్షన్లకు హాజరు కావటమూ, ఫోటోలు దిగటమూ, వగైరా కార్యక్రమాలు కొనసాగిస్తూనే వుంది.

ఎస్.